కిరస్తానీ పాస్టర్ వల్ల నాడే కనులపండుగ అయిందని. ఆ మాట పలువురు పలువిధాలుగా అర్థం చేసుకొనేవారు. కొందరేమన్నా ఆమెయొక్క పచ్చగడ్డిమోపును కనుం పండుగకు ఊరికేఏమీ డబ్బులివ్వకుండా తిన్నట్టు పెద్దావునాడే తినేసింది అని. కొందరు నాడే ఆమెకు దేవుడుకనబడి ఆమె నెత్తిమీద పాపాల బరువు రూపంలోనున్న పచ్చగడ్డిమోపును జీవన ప్రవాహంలో పడేసి మాయంచేశాడని. ఇలా ఎవరికితోచిన అర్థంవారు చెప్పి చెప్పి తుదకు దాన్ని క్రొత్తమతంక్రింద జమవేసి ఆ ముసలిదాని మతం "వంతెనమతం" అన్నారు-అందులో అన్ని పండుగలు, అన్ని పరమార్థాలు, ఉన్నాయి అన్నారు. ఆమె మనకంటికి మళ్ళీ కనబడకపోయినా ఆ వంతెన నేటికీ నిలిచివుండి ఆమె అనుభవాన్ని సూచించేని.

.... .... .... .... ....

## ఆర్థిక స్వాతంత్ర్యం

పొలతి పోలమ్మ—దొరపొగాకు దాన్నే కుంఫినీ పొగాకు, దాన్నే బార్న్ పొగాకు, దాన్నే వర్జీనియా పొగాకు అనిన్నీ ఎన్నో పేర్ల ప్రజలు పిలుస్తున్నారు, కొత్త వ్యాపారంగా తెలుగునాట నేడు వ్యాపిస్తూవున్న దనకం చేతను—కాదు మరి! చిన్నపిల్ల వాణ్ణి పద్నాలుగు ముద్దుపేళ్ళ పిలవం? కాసులు అనీ కన్నులు అనీ, గుమ్మడు అనీ, అమ్మడుఅనీ ఆలాగే అదిని—పొలతి పోలమ్మ అని కామాసుకథ ప్రారంభించాను.

పొలతి పోలమ్మ దొరపొగాకు ఫ్యాక్టరీపనిలో కూలీగా కుదిరింది. పసుప్పచ్చని బీరపువ్వురంగున మెఱసిపోతూ వుండె

కారియర్, తెల్లని నువ్వు పువ్వుమంపు గొల్వే సొంపైనచీర. ఆ రెండున్నూ ఆమె వొంటిచాయను ఏర్పాటుగా కాపరుస్తూ వుంటే, చూచేజనం ఆమెను నిలువెత్తునా గంటూ, కొత్తరక పొవ్వాగాకు మొక్కను, రేవడిమీద ఏపుగాపెరిగి నీలంగా పూత పూపినదాన్ని మెచ్చుకున్నట్టు మెచ్చుకో సాగేరు.

చకచకా నడుస్తుంది. పకపకా నవ్వుతుంది. పదిమంది మధ్య వొక్కర్తెగా గోచరిస్తుంది. ఒక్కర్తే వున్నప్పుడు పది మందిలా అభినయిస్తుంది ఎప్పుడు కలుసుకు చూడండి! ఎన్నాళ్ళకు పలకరించి చూడండి, వెనకటిమచ్చే! అదే ఎల ప్రాయం! అదే కొలపాత్ర!

* * * * *

ఫ్యాక్టరీపనికి వ్యవసాయపు పనికీ సహస్రం వార. ఆ సంగతి వేరే నేను వ్రాయనక్కర్లేదు. మొదటి పనిలో అంతా అవర్! రేక్కవర్! ఎటికెక్కెట్; అప్ఫ్!—రెండోపనిలో అంతా షవర్! సైక్కోవర్; ఏమీ బిలిటీ: అరోరా! ఉప యోగించినవన్నీ విదేశీ మాటలని తోసెయ్యబోకండి! ఆలో చించండి! ఆలోచించిన కొద్దీ నాయకి క్లోసుఅప్—లోలాపెరు గుద్ది. పత్రికల ముఖచిత్రంగా విజృంభిస్తుంది. చత్రం కట్టించుకు విజ్ఞానధనులందరూ తమ కచ్చేరీబల్లలమీద పెట్టుకుంటే కృషికి హుంషారిస్తుంది.

* * * * *

ఉదయాన్ని వెళ్ళినప్పుడు లేంది సాయంకాలం ఫ్యాక్టరీ పనినుంచి తిరిగి రావడంలో డబుల్ టైగర్ డోరియా జాకెట్టు

తొడిగింది. బహుశా దారిలో టైలర్ ఆపొద్దుగ్గాని తయారుచేసి యివ్వలేక పోయివుంటాడు. పొద్దున్న వెళ్ళినప్పుడు కానరాంది. సాయంతరం తిరిగి వచ్చేలో ఆమె బర్మా ముడిచుట్టూ గుల్షబ్ వూ ఘుమ ఘుమ! ఎక్కడిదని వ్రాయను? రోడ్డుదారిని గాక అడ్డదారినివస్తే, కూలిపోయిన ఒకానొక పురాతనపు బంగాళా ముందు ఉమ్మెత్తల్లో వెదికితే ఒక్కచోట ఉంది, ఒక గుల్షబ్ మొక! ఇఖమరి ప్రాతఃకాలాన్ని వినరాని మట్టెలచప్పుడు ప్రభాతకాలాన్ని కనరాని గాజుల త్రిప్పుడు, అలాంటివన్నీ సాయంకాలం ఊతం గొన్నాయి అంటే దేన్నిబట్టి? నాటి సాయంకాలం ఆమె చేతికి వచ్చిన అస్సలైన సిల్వర్ రూపాయను బట్టి అని అనుకోకతప్పదు. ఆ వరబడిని నెలకు ముప్పై రూపాయలు! ఓహో!

క్రమంగా ఆమెతోటి వాంగ్రంతా పక్కతెన్నులబడి యెవరి యిళ్ళకు వాళ్ళు పోతూవున్నట్టు వెళ్ళిపోయినారు. ఆమె వొక్కర్తే యింకా పట్నం వెంపుకు గట్టే నడుస్తూవుంది. లేత వెన్నెల! కూతగాలి! మరొక్క అడుగు వేసింది. బాటకు పడమటివైపు "పార్పెట్" సిమెంటు కడ్డీలు!

ఆ కడ్డీలట్టుకు నిలబడింది. నిలబడి నదికేసి చూస్తూవుంది. చక్కటి లాంచి, లాంచిమీదో దొరగారు, దొరగారి చేతిలోపల ఒక సిగారు: "గుడ్నైట్! దొరగారూ" అంది పోలమ్మ. దొరగారు వెంటనే "గుడ్నైట్" అంటూ తన సిగార్పొగ నీటిమీదినుంచి నీలాపుటావిరిగా గట్టుకూదేడు. ఆ దొరగారి ఆ హౌసుకు ప్రతి హౌసుగా పోలమ్మ తానేంచేయాలో పాలు పోక వెనక్కు తిరిగిచూచింది.

ఎవరైనా ఇతర్లుంటారేమో వస్తారేమో అనే భయం కూడా లోపల స్వతస్సిద్ధంగా వుంటే వుండి వుంటుంది అంతర్జ్వరంలా !

పోలమ్మయొక్క అత్త అనగా మగనితల్లి, ఎక్కణ్ణుంచి వస్తూవుందో గుండెలు బాదుకొంటూవచ్చి లటక్కన పోలమ్మ గొంతు తన జేనవంపు—అప్పుడే చమక్కున వెలిగిన విద్యుద్దీపపు గాంతి వచ్చుపడేటట్టు—అదిమిపట్టి "నీకిదేం పొయ్యే కాలం వచ్చిందే ? ఊళ్లోవున్న నీ యేరళ్ళందఋా దీపాలెట్టకుండా కొంపలకు జేరుకుంటూంటే నీవిలా పేఁపేగి యిక్కడ నిలుచుండి పోనావు ?" అని అడిగింది.

పోలమ్మ—"ఊఁ నోరుచేసుకు గోలచేయకు, ఆవలనే ఫ్యాక్టరీ పనిచేస్తున్న దొరగారి లాంచి వెడుతోంది. పైకిచూడు ! మొన్న వాకటోతేదినుంచి నేను వృత్తిపన్ను కడుతూవున్న మ్యునిసిపాల్టీల పాదరసపు బల్బుబిబ్బిపోయి కాంతిల్లుతూవుంది" అని తన గొంతు తప్పించుక నిక్కచ్చిగా గ్రుడ్లురిమింది.

ఆలా ఉఱమకముందే నోటపిడుగడిందో ఏమో ?— "మదరిన్లా" మొగం మాడిపోయింది. మాడిపోయి మళ్ళిపోయింది.

కోడలు కులాసాగా తన స్వార్జితపు, కష్టార్జితపు, సిల్వర్ రూపాయ పైకి తీసుకు, సిమెంటు ఖడ్డీమీద ఖరాగా మోగించి మెర్క్యురీలైట్ ఛాయను ముద్దెట్టుకుంటూ,

"సిల్వర్‌దేమాయ ! కల్వాందేరాయ !
హల్వాదే తీపి ! అత్తకేం తెల్సు ?"

అంటూ పాడుకుంది, చాలాలేటు అవర్‌దాకా !

.... .... .... .... ....